# బావను చేసుకుంటే బాగుండేది

బి.ఆర్.సి. మూర్తి

డిప్టీ కలెక్టరు చలపతిగారిల్లు కోలాహలంగా వుంది. సందర్భం కూతురు పెద్దమనిషైంది, కాకపోతే ఆలస్యంగా. ఆయనవున్న ఊళ్లోనే పెద్ద చెల్లెలు కుటుంబం వుంది. ఆవిడకు అంతా ఆడ సంతానం. చిన్న చెల్లెలు రుక్మిణిది పక్క ఊరే. భర్త పోయినప్పట్నించీ మిషన్ కుడుతూ, ఒక్కగానొక్క కొడుకును పట్నంలో చదివిస్తున్నది. భోజనాలయ్యాక అంతా ఆరుబైట వసారాలో కూర్చుని పిచ్చాపాటీ కబుర్లలోకి దిగారు.

'రాజు బావను చేసుకుంటావుటే?' అనడిగారు చలపతి, కూతురు రోజాని సరదాగా.

"అయ్యే... కట్నం లేకుండ మేనల్లుడికిచ్చి చెయ్యాలని చూత్తుండు" అంది పనిమనిషి నూకాలు, ముసి ముసినవ్వుతో.

'ఆ అర్భకుణ్నా? సినిమాల్లో రమణారెడ్డిలా వుంటాడు. నేను ఎడమకాలితో తంతే పోయి వాళ్ల వూళ్లో పడతాడుట అంది చలపతిగారి గారాల కూతురు రోజా.

'నేను పీలగా వుండటానికి కారణం మాల్‌న్యూట్రిషన్' అన్నాడు రాజు ఉడుక్కుంటూ.

'బావా బావా పన్నీరు; బావను పట్టుకుని తన్నేరు' అంది రోజా యింకా ఉడికిస్తూ.

'ఏమే. వుడ్ బీని పట్టుకుని అలా అనచ్చా?' అన్నారు చలపతి.

'చాల్లే ఊరుకోండి! ఉడ్ బీ లేదు బిగ్ బీ లేదు. నా కూతుర్ని ఐ.పి.ఎస్. వాడికే యిస్తా. దాని పెళ్లి నాటికి సప్తసముద్రాలు దాటైనా ఐ.పి.ఎస్. వాణ్ని వెదికి పట్రాకపోయారో, నేను ఉరేసుకుని ఛస్తా!' అని, తన నిర్ణయం అప్పటికప్పుడే ప్రకటించింది, చలపతిగారి భార్య పంకజం.



గృహవాతావరణం వున్నట్లుండి వేడెక్కింది. చల్లబరుద్దామని 'అంత మాటెందుకులే వదినా? సాధారణంగా మేనరికం వుంటే ఎవరూ పరాయి సంబంధానికి పోరు. అయినా చేసుకునేది అది కదా. దాన్నే అడుగుదాం. ఏమే పిల్లా, పీచు, దమ్మిడికాసు. మా యింటి కోడలుగా వస్తావా?' అంది రుక్మిణి.

'మీరు మా కంటే తక్కువ అత్తయ్యా!' అంది రోజా ఠకీమని.

'నిజమేనమ్మా. మీ మావయ్య పొగాకు కంపెనీలో గుమాస్తాగా చేసేవారు. ఏమీ దాచలేదు' అంది రుక్మిణి కాస్త నొచ్చుకుంటూ.

ఇంతలోకే ఇంటి ముందు ఓ కారాగింది. ముందు బిళ్ల బంట్రోతు దిగి వెనక డోరు తెరిచాడు. జిల్లా కలెక్టరు, ఆయన సతీమణి దిగారు. చలపతిగారి చెల్లెళ్లు తప్ప అంతా యింట్లోకి వెళ్లారు.

'రండ్రండి. వెల్‌కం టు యు. ఈమె మా చెల్లెలు. పెనిమిటి ల్యాండ్ లార్డు. ఎక్కడెక్కడ పొలాలు, స్థలాలు వున్నయో వాళ్లకే తెలియదు' అంటూ పెద్ద చెల్లెలు సరోజను పరిచయం చేసి ఊరుకున్నారు.

రుక్మిణి చిన్న బుచ్చుకుని 'కాఫీ తెస్తా' అంటూ యింట్లోకి వెళ్లింది.

** ** **

రాజు, రోజా పట్నంలో ఒక కాలేజీ. రాజు ఎం.పిసి., గ్రూపుతో, రోజా బై.పిసి., గ్రూపులో చదివారు.

** ** **

ఏడేళ్లు గడిచినయ్ కాలచక్రంలో, రోజాకు వరాన్వేషణలో భాగంగా అన్ని ప్రముఖదినపత్రికల్లో ప్రకటన ఇచ్చారు. కాని రోజాకు బొల్లిమచ్చల కారణంగా ప్రతి సంబంధం వెనక్కి పోతున్నది. పెదవులతో ప్రారంభమై మొహం. వీపు అంతటా పాకింది. 'మందులు యిప్పిస్తున్నాం. ఇటీజ్ క్యూరబుల్' అని ఎంత చెప్పినా, అవతలివాళ్లు 'పుట్టే పిల్లలకు హెరిడిటరీగా ఈ వ్యాధి రాదని మీరు భరోసా యివ్వగలరా?' అని ఎదురు ప్రశ్నవేసేవారు. చలపతిగార్కి విసుగొచ్చి మ్యారేజి బ్రోకర్‌తో 'కట్నం ఎంతైనా పర్లేదు. బ్లేంక్ చెక్కు సైన్ చేసి యిస్తాను. పిగర్ వాళ్లనే వేసుకోమనండి' అని తేల్చి చెప్పారు ఫైనల్‌గా.

కొన్నేళ్ల పాటు పేపరు ప్రకటనలు. ఉత్తరప్రత్యుత్తరాలు జరిపిన పిదప. ఎట్టకేలకు ఐపిఎస్ వరుడు దొరికాడు. కాని అతగాడు ఇండియన్ పోస్టల్ సర్వీసు. హృదయ వైశాల్యంతో చేసుకుంటాం అని ముందుకొచ్చారు. అంతే చాలని భారీ నగలు, సారెతో అత్తవారింటికి పంపారు, రోజాని.

అక్కడ ఆడపెత్తనం. జీతం తల్లి చేతికిచ్చేవాడు రోజా మొగుడు. నోరు తెరిచి పల్లెత్తు మాటంటే, 'మా తల్లీకొడుకుల్ని విడదీసి వేరు కాపురం పెట్టాలని చూస్తున్నావా? మంచి ట్రైనింగే యిచ్చారు పుట్టింట్లో మొత్తానికి' అని విరుచుకుపడేవాడు.

రోజా పని వెనక నుయ్యి ముందు గొయ్యి అన్న చందం అయింది. ఆఖరికి యింటి ముందు కొస్తే మల్లెపూలు తీసుకుంటానంటే 'మా అమ్మనడిగి తీసుకో పైసలు' అనేవాడు.

తగుదునమ్మా అని భోజనం కూడా ఆవిడే వడ్డించేది. పండగ, పబ్బం వస్తే ఆవిడే తలంటి వీపు రుద్దేది.

రోజాకు పరాయి యింట్లో పేయింగ్ గెస్టు వున్నట్లున్నది.

** ** **

తను ఆర్థికంగా ఎంత అస్వంత్రురాలో పుట్టింట్లో చెప్పి, బాధపడ్డది రోజా.

'ఏమ్మా, ఎమ్మెస్సీ చదివిన నీకు రాజమండ్రిలో ఉద్యోగమే కరవైందా?' అన్నారు తల్లిదండ్రులు.

'ప్రతివాళ్లూ నెట్, స్లెట్ లేదా యం.ఫిల్. అడుగుతున్నారు నాన్నా!'

'అయితే ఒక పన్చెయ్యి. తమిళనాడులో యం.ఫిల్. ఏడాదిలో అయిపోతుంది. మధురైలో మా ఫ్రెండున్నాడు. వాళ్లింట్లో వుండి ఎం.ఫిల్. పూర్తి చెయ్యి. నేను నెల నెలా డబ్బు పంపిస్తుంటాను. ఇప్పుడే లెటర్ రాస్తాను. బాధపడవాకె' అన్నారు చలపతి.

'మరి మా ఆయనకు ఫుడ్...' మధ్యలో ఆగిపోయింది రోజా.

'వాళ్లమ్మ వుందిగా డెడ్ వుడ్. కొంత కాలంపాటు ఐసిఎస్ (ఇండియన్ కుకింగ్ సర్వీస్) చేస్తాడు లేదా ఏ మెస్‌లోనో తింటాడు.'

'ఒక ఏడాదిపాటు నిన్ను మిస్ అయితే అయ్యగార్కి తెల్సి వస్తుందపుడు, భార్య అవసరం' అంది పంకజం, భర్త వాదంతో ఏకీభవిస్తూ.

రోజా తన బాగు కోరే తల్లిదండ్రుల తపన అర్థం చేసుకుంది.

** ** **

గిర్రున యేడాది తిరిగింది. రోజా యిప్పుడు యమ్మెస్సీ., యం.ఫిల్. పబ్లిక్ స్కూల్లో టీచరు. అయితేనేం? తన జీతం ఖర్చు పెట్టుకునే స్వేచ్ఛ లేదు. ఫస్టుతారీఖు భర్త పే ప్యాకెట్ లాగేసుకుంటాడు.

'నా ఖర్చులకు కాస్త ఐనా యివ్వరా?' అంటే 'నీకు ఖర్చులు ఏముంటాయ్? నా బండి మీద స్కూల్లో డ్రాప్ చేస్తున్నాను. వచ్చేటప్పుడు నేను పికప్ చేసుకుని వస్తున్నాను. లంచ్ బాక్సు యింటి నుంచి తీసుకెళ్తుంటివి. అక్కడస్కూలు క్యాంటీన్ నుంచి మార్నింగ్ టీ. ఈవెనింగ్ టీ వస్తుందన్నావు కదా. ఆడవాళ్లల చేతిలో డబ్బుంటే రోల్డు గోల్డు వస్తువులో, పూసలలో కొంటారు. పొదుపుగానే వాడ్తాగా. ఒకళ్ల చేతి మీదగా ఖర్చు చేస్తే నయం' అనేవాడు.

'మీ పురుషాధిక్యం పోనిచ్చుకున్నారు కాదు. నా జీతం యింతేనని తక్కువిస్తే అప్పుడేం చేసేవారని' ప్రశ్నించింది.

'కొత్త వుద్యోగంలో ప్రవేశించేటప్పుడు నన్ను తోడుగా రమ్మన్నావు కదా. నీ ఎపాయింట్‌మెంట్ ఆర్డరు నాచేతికిచ్చి యింట్లో మీ కస్టడీలో వుంచమన్నావుగా. నన్ను మోసం చేయగలవేమోగాని నీ అంతరాత్మని మోసం చెయ్యలేవు. మన దగ్గరా యీ పప్పులు వుడికేది?' అని భర్త అనటంతో, ఆ టాపిక్‌కి స్వస్తి చెప్పింది రోజా.

** ** **

రోజాకు వేవిళ్లొచ్చాయ్.

'అసలే అర్భవతివి. దానికి తోడు గర్భవతివి. పురుడొచ్చేదాకా మీ యింటి నుంచి ఎవరైనా వస్తారమ్మా?' అనడిగింది రోజా అత్తగారు వెంకాయమ్మ, తనకు పనిభారం పెరిగే సూచనలున్నాయని.

'ఎవరూ వచ్చేవాళ్లు లేరత్తయ్యా. ఎవరి తిప్పలు వాళ్లు పడాల్సిందే. ఇక్కడే హాస్పిటల్లో పురుడు పోసుకుంటా' అంది రోజా అత్తగారి అంతర్మథనాన్ని కనిపెట్టి.

** ** **

మొదటి కాన్పు ఆడపిల్ల. సిజేరియన్ చేసి తీయాల్సి వచ్చింది.

** ** **

ఇప్పుడు...

నెలలు నిండక ముందే రెండో కాన్పు వచ్చింది. ప్రిమెచ్యూర్ ప్రెగ్నెన్సీ కావటాన డాక్టర్లు పెద్దాపరేషన్ అవసరం అన్నారు. భర్త కన్సెంట్ కావాలన్నారు. అతను రాకుండా భీష్మించుకుంటే చలపతిగారే సైన్ చేసి ఆ ఫార్మాలిటీస్ పూర్తి చేశారు. రోజా ఆడపిల్లను ప్రసవించింది. కానీ గర్భసంచి తీసేయాల్సి వచ్చింది. రెండో తడవ కూడా ఆడ పిల్లే కావడం, ఇంక పిల్లలు పుట్టే అవకాశం లేకపోవడంతో, రోజా అత్తవారింట్లో అందరి మొహాలూ ముడుచుకు పోయినయ్.

'ఒరే అబ్బాయ్, వంశాంకురం లేకపోతే నీకు పున్నామనరకం తప్పదు. మన వంశం యింతటితో ఆగిపోవాల్సిందే. ఖర్మ ఖర్మ! మన కెక్కడ సంప్రాప్తించిందో ఆ నక్కబొక్కల పాడు వారి సంబంధం' అత్తగారు అగ్గి మీద గుగ్గిలం అయింది.

ఎక్స్, వై క్రోమోజోమ్స్ కలయిక గురించి తెల్సిన భర్త కూడా తల్లికి వంత పాట పాడటంతో, రోజాకు ఏడుపొచ్చినంత పనైంది.

భర్త కూడా మునుపటిలా లేడు. చీటికి మాటికి చిరాకు పడ్తున్నాడు. రోజా పాపం ఎంతో కష్టపడి భర్తకు యిష్టమని మైసూర్ పాక్ చేస్తే, 'సుత్తితో కొట్టే గానీ పగిలేట్టులేదు. గుండ్రాయి ఎక్కడుందో చూడాలి' అంటూ తనే విట్టుకు నవ్వుకున్నాడు.

ఒక రోజున కాస్త నీళ్లు ఎక్కువై అన్నం మెత్త



కిస్తే "మనుష్యులెవరూ తినరు. కావాలంటే ప్యాకు చేసి పుట్టింటికి పంపు. నేనేమీ అనుకోను. నీ నలభీమపాకాన్ని మీవాళ్లు కాస్త రుచి చూస్తారు' అంటూ వ్యంగ్యంగా మాట్లాడాడు.

మగ సంతానం లేమి వల్లే యీ చిటపటంతా అని అర్థం చేసుకుంది రోజా. ఒకరోజు భర్త మూడ్ చూసి ఒక మగనలుసును దత్తత తీసుకునే విషయం ప్రస్తావించిందిరోజా.

'నాకు పుట్టిన కొడుకేనా ఆస్తి తినడానికి అర్హుడు' అని ఖరాఖండిగా చెప్పాడు.

మెట్టినింట్లో వ్యతిరేకపవనాలు వీస్తున్నాయని తెల్సి 'ఆ యిద్దరు పిల్లల్ని ఎలాగోలా వృద్ధిలోకి తీసుకురామ్మా' అని సలహా యిచ్చారు అమ్మానాన్నలు.

** ** **

రోజా చిన్న పిల్లను క్రెష్‌లో వదిలిపెట్టి పెద్ద పిల్లను తన స్కూల్లోనే చేర్పించింది. ఇంట్లో తన పనేదో తనది. తనతో ఎవ్వరూ ఆప్యాయంగా మాట్లాడరు. రోజులలా నిస్సారంగా గడుస్తున్నయ్.

** ** **

గోరు చుట్టుపై రోకలి పోటు అన్నట్లు పోస్టల్ ఏజెంట్స్ MIS కమీషన్ స్కాములో టివి 9 నిఘాలో రోజా భర్త ప్రమేయం వుందని ఆరోపణ రావటంతో, ఆయన్ని కరీంనగర్ ట్రాన్స్‌ఫర్ చేశారు. అది మావోయిస్టులు బలంగా వున్న ప్రాంతం. ఆయన ఎట్లా వున్నారోనని ఇటు రోజా దిగులు పట్టుంటే, 'కొత్త ప్రాంతం. నా జీతం నాకే సరిపోతుంది. నీ కేం పంపించలేను' అని తేల్చాడాయన.

'మిస్ ఫార్చున్స్ డు నాట్ కమ్ సింగిల్' అని ఆంగ్లంలో ఒక సామెత వుంది. రోజా పన్జేస్తున్న స్కూల్ని ఒక కార్పొరేట్ తిమింగలం టేకోవర్ చేసింది. ట్రాన్సిషన్ పిరియడ్‌లో టీచర్లకు జీతాలు నిలుపుదల చేశారు.

** ** **

ఒక రోజు రాత్రి...

రోజా పరీక్ష పేపర్లు దిద్దుతున్నది. ఉయ్యాల్లో పడుకున్న పిల్ల లేచి ఏడ్వటం మొదలెట్టింది. అదే సమయానికి పోతపాల డబ్బా అయిపోయింది. పర్సులో చిల్లర తప్ప మరేం లేదు. తన అశక్తతకు కుమిలి పోతూ 'నా కడుపున ఎందుకు పుట్టావు తల్లీ. మంచి యింట్లో పుట్టలేకపోయావా?' అని నెత్తీ, నోరు బాదుకున్నది. పుండు మీద కారం అద్దినట్లు రేడియోలో దివంగత ఎన్.టి.ఆర్. వికలాంగుడి పాత్రలో పాడిన పాట 'నా వరాల తండ్రీ నీవేల పుడితివీ' అనే పాట వస్తున్నది.

రోజా గదిలో లైటు వెలుగుతుండటం చూసి 'ఏమ్మా, ఇంకా పడుకోలేదా?' అని అడిగింది అత్తగారు.

'రెండోది గుక్క పట్టి ఏడుస్తున్నది. ఇంట్లో ప్రోమా డబ్బా అయిపోయింది.' బదులిచ్చింది రోజా కళ్లొత్తుకుంటూ.

'ఓస్. ఇంతేకదా. పిల్లని నాచేతి కివ్వు' అని పక్క వాటా తట్టింది. 'అత్తయ్యా. భర్త పక్కన పడుకున్న స్త్రీని లేపి మా పిల్లకు కాస్త చనుబాలు యిమ్మంటే ఏం బాగుంటుంది?' అని వారించబోయింది రోజా. 'ఆ అమ్మాయి నా మాట కాదందులే' అంటూ పాలు యిప్పించి నిద్ర పుచ్చి పడుకోబెట్టింది.

రోజా మనసు కృతజ్ఞతతో నిండిపోయింది. కాని ఆమె పట్ల గౌరవం అట్టే కాలం వుండ

# సంగడి

## (కథాసంకలనం)

**సంపాదకుడు: డాక్టర్ టి. శ్రీరంగస్వామి**
**సైజు: 1/8 డెమ్మీ,**
**పేజీలు 132, వెల: రూ.80/—,**
**ప్రతులకు:**
**విశాలాంధ్ర బుక్ హౌస్**
**అన్ని బ్రాంచీలు అండ్ శ్రీలేఖ సాహితి,**
**ఇంటి నం. 14—5/2,**
**మండల కార్యాలయం ఎదురుగా,**
**హసన్‌పర్తి,**
**వరంగల్లు—506371.**

'సంగడి' అంటే స్నేహం అని శ్రీరంగస్వామి ఆదిలో ముందు మాటలో అర్థం చెప్పారు. ఆ పేరు గల కథ ఇందులో లేనందువల్ల ఇబ్బంది లేదు గాని, కథకుల కలయిక, స్నేహం అనే ఉద్దేశంతో ఈ సంకలనానికి ఆ పేరు పెట్టారు కాబోలు. ఓరుగల్లు పట్టణం కళలకు కాణాచి, అదే విధంగా కవులకు, కళాకారులకు, కళాపోషకులకు ఆటపట్టు. 30 వసంతాల కింద ఏర్పడ్డ శ్రీలేఖ సాహితీ గురించి సాహితీసమారాధకులందరికీ తెలుసు. దీని సారథి డాక్టర్ టి. శ్రీరంగస్వామి. ఆయన సాహితీసమారాధనా కార్యక్రమనిర్వహణ సారథి. 61 పుస్తకాల్ని తమ సంస్థ ద్వారా వెలుగులోకి తెచ్చారు. అందులో కథాసంకలనాలు మాత్రం ఈ 'సంగడి' సంకలనంతో కలిపి ఐదు.

ప్రాంతీయదృక్పథాలకు అతీతంగా, కోస్తా, రాయలసీమ, తెలంగాణ కథకుల కథ లెన్నో రచయితల, రచయిత్రుల ఫోటాలతో ప్రచురించారు. గ్రంథంలో 32 కథలు చోటు చేసుకున్నాయి. లబ్ధప్రతిష్ఠులు కొందరితో పాటు కొత్తగా కలం పట్టినవాళ్లు ఇందులో చాలామంది ఉన్నారు. ఈ కథలు ప్రకటించడం గురించి ఆయన మాటల్లో చెప్పాలంటే-మనిషి ప్రయత్నించాల్సి ఉండాలి. తెలుగు భాష పట్ల, సాహిత్యం పట్ల రంగస్వామి గార్కి మక్కువ ఎక్కువ. అదే ఈ సంకలనాన్ని వెలుగులోకి తెచ్చేట్టు చేసింది.

కథల విషయానికొచ్చినట్లైతే, మగ సంతానం కోసం పరితపించేవారి కోసం వ్రాసిన కథ 'బాబు కావాలి!' కూకట్ల తిరుపతి వ్రాసిన 'రామసక్కని సుక్క' తెలంగాణ మాండలికంలో సాగిన కథ. 'ఆకులు రాల్చిన వసంతం' ఆస్తుల కోసం కుమ్ములాడుకునే వాళ్లకు కనువిప్పై నిలుస్తుంది. 'వయోభేదం' కాలానుగుణ్యమైన మనిషి అవస్థలకి అద్దం పట్టేదిగా అగుపిస్తుంది. 'ఉత్తరం కథ' నేటి సెల్ ఫోన్ల గురించి, కొరియర్ వ్యవస్థ వచ్చి పోస్టల్ వ్యవస్థ ఇరకాటంలో పడటం ఛాయామాత్రం వివరించగలదిగా ఉంది. ఆచార్య దేవకి వ్రాసిన కథ 'జంతువు' ఆలోపింపజేస్తుంది. కామాంధుడైన తండ్రి, కూతుర్నే పాడు చేస్తే రాగల పర్యవసానాన్ని వివరిస్తుంది. మంచి కథ ఇది.

ఉప్మా మీద కథ, రివర్స్ గేర్ కథలు సాదాసీదాలు. నాకూ ఎదుటివారికీ, అదా సంగతి, పెళ్లి ప్రయాణం, బుద్ధి వచ్చే, పెళ్లి ఇంటర్వ్యూ కథల్లోని అంశాలు వాచ్యం చేయబడ్డాయి. నేరం కథలో లంచగొండి హెడ్ దర్శనమిస్తాడు. అంబల్ల జనార్ధన్ 'వైశాల్యం', ఎమ్మెస్సార్ 'ఆదర్శం' స్వామినాయుడి 'చివరకు మిగిలేది', అని శెట్టిరజిత' దేశదిమ్మరి' వేటి కవే కథా చిత్రాలు. శ్రీరాగి, దుర్గాప్రసాద్, కొంపల్లి విజయప్రసాద్, కందాళ సుదర్శన్, మారగాని రాంబాబు, కట్టా రాంబాబు మొదలైనవారి కథల్లో జీవితం—విలువలు గోచరిస్తాయి. కథను కొందరు ఉపాధ్యాయులైన కారణాన బాగా నడిపారని చెప్పొచ్చు.

ఆఖరి మూడింట్లో, ఒక దానిలో ట్రాఫిక్ నియంత్రణ గురించి, స్త్రీ ఉద్యోగం చేయాలన్న తాపత్రయం కలిగివుండటం గురించి, మానవత్వం గురించి రచయిత్రులు కథలు నడిపిన తీరు బాగుంది. 'జీవితదర్పణం' కథ గుండె, మానవసంబంధాలకు సంబంధించినదే! ఎక్కువ కథల్లో పస లేదు. భాష మీద పట్టు కనిపించకపోవడం కాస్త ఇబ్బందిగానే ఉంది. ముఖచిత్రం మాత్రం చూడముచ్చటగా ఉంది. రంగస్వామి గారి ఈ ప్రయత్నాన్ని అభినందించి తీరవలసిందే!

**డాక్టర్ మంతెన**

---

లేదు.' ఆ కథా, కమామిషు ఎట్టిదనగా....

'ఏమిటే, డబ్బు లేదో లేదో అంటావు. నా కొడుకు పంపించే డబ్బంతా ఏం చేస్తున్నావు?' అనడిగింది అత్త గారు ఒకసారి. 'ఆయనే వుంటే మంగలితో పనేముంది' అని మనసులో అనుకుంటూ 'ఆయన డబ్బు పంపిస్తే లేనిదేముంది. అయ్యో రామ! ఆయన సెకండ్ సెటప్ పెట్టుకున్నార్ట అక్కడ' అంది.

'అన్నీ తెలిసే యిచ్చారు కదా మీ వాళ్లు' అందామె.

ఈ మాటకు గుండె మీద గునపం గుచ్చినట్లైంది రోజాకు. 'చూస్తూ చూస్తూ ఎవరూ కూతురు గొంతు కొయ్యరు. మీకే ఒక కూతురుంటే యిలా మాట్లాడేవారేనా?' అంది పెల్లుబుకుతున్న దుఃఖాన్ని అణచుకుంటూ.

'నువ్వు రంభవైతే నా కొడుకు పరాయి స్త్రీ వైపు చూస్తాడా?' అంది తప్పంతా తనదే అయినట్లు.

రోజాకు యింక సంభాషణ పొడిగించటం యిష్టం లేక తన గదిలోకి వచ్చి టీ.వీ. పెట్టుకుంది. మహా నటి భానుమతి మృతి సందర్భంగా, ఆవిడ నటించిన కొన్ని చిత్రాల్లోని హిట్ సాంగ్స్ ప్రసారం చేస్తున్నారు ఒక ఛానెల్ వాళ్లు. మల్లీశ్వరిలోని 'కోతీ బావకు పెళ్లంట, కోయిల తోట విడిదంటా' పాట వింటూ నిద్రాదేవి ఒడిలోకి జారుకుంది రోజా.

** ** **

'పేపర్!' అంటూ పేపర్ బాయ్ కేకతో మేల్కొంది తెల్లారి. ఒక ప్రముఖదినపత్రిక తమ ఆదివారం అనుబంధంలో సెల్ఫ్ మేడ్ వ్యక్తుల జీవితవిశేషాల్ని వ్యాసరూపంలో ప్రచురిస్తుంది.

'ఏమిటి మా బావ ఫోటో వేశారు? విదేశాలకు వెళ్తున్నాడా? విదేశాల నుంచి తిరిగొస్తున్నాడా?' అనుకుంటూ ఆసక్తిగా పుటలు తిరగేసింది. 'ఫ్రం ర్యాగ్స్ టు రిచెస్' పూర్తి పాఠం చదివి ఆశ్చర్యచకితురాలైంది. 'వావ్! రాజస్థాన్ ఉదయపూర్‌లో IIT–JEE కి కోచింగ్ యిచ్చే ఒక కార్పొరేట్ కాలేజీలో మేథ్స్ ప్రొఫెసరా? జీతం సంవత్సరానికి కోటి రూపాయలా! ఔన్లే. అంబానీ సోదరులు జీతం కింద చెరి 22 కోట్లు తీసుకోవడంలా? వారాలు చేసుకుంటూ, స్ట్రీట్ లైట్ల కింద చదువుకుంటూ ఎంత ఎత్తుకు ఎదిగాడు? ఓ మైగాడ్! ఎంత ఎత్తుకు ఎదిగినా ఒదిగివుండే స్వభావం బావది. పెళ్లి చేసుకున్నాడా? హాయిగా హనీమూన్ ప్లేస్ స్పేస్‌లో పెట్టుకోవచ్చు. అంత డబ్బేం చేసుకుంటాడు? ఫోటోలో అచ్చం యువ హీరోలా వున్నాడు. 'నూటొక్క జిల్లాకు అందగాణ్ని' అని భ్రమించేలా. ప్చ్! బావను చేసుకున్నా బావుండేది' అనుకుంది రోజా, ఒక్క క్షణం తన స్థితి అంటే, తాను వివాహిత. ఇద్దరి పిల్లలకి తల్లిననే మాట మర్చిపోయి.

ట్రాన్సిస్టర్లో లీలగా ఘంటసాల పాట విన్పిస్తున్నది. 'ఈ నాటి ఈ బంధమేనాటిదో....'

"కాదు. 'ఈనాటి ఈ కర్మ యే నాటిదో..." అంటూ ట్రాన్సిస్టర్ ఆఫ్ చేసింది రోజా. స్టార్ టీ.వీ.లో 'డెస్పరేట్ హౌస్ వైవ్స్' చూస్తూ వుండి పోయింది. ●